బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నేతల చేరిక

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అందోల్ నియోజకవర్గ అభ్యర్థి క్రాంతికిరణ్

అల్లాదుర్గం, నవంబర్ 28 : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు మంగళవారం అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయా పార్టీల నుంచి సుమారు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజి యాదవ్, ఎంపీటీసీ దశరథ్, బీఆర్ఎస్ నాయకులు సూర్య కుమార్, బస్వ రాజ్, రమేశ్, తదితరులు ఉన్నారు.

అందోల్‌లో దళితులందరికీ దళిత బంధు

కొండాపూర్‌లో ప్రచారం చేస్తున్న అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ సతీమణి పద్మావతి

రేగోడ్, నవంబర్ 28 : మండల పరిధిలోని కొత్వాల్‌పల్లి, కొండాపూర్ గ్రామాల్లో మంగళవారం అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటిక్రాంతికిరణ్‌కు మద్దతుగా ఆయన సతీమణి పద్మావతి ఇంటింటా ప్రచారం చేశారు. దళితులందరరికీ ఒకేసారి మన అందోల్ నియోజకవర్గ ప్రజలకు దళితబంధు అందిస్తామని నిన్న డాకూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. కావున తప్పకుండా ఈ అవకాశాన్ని దళితులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, సర్పంచ్‌లు తుకారాం నాయక్, అనితారవీందర్, నాయకులు ప్యారారం శంకరప్ప, విజయ్, ప్రసాద్, దినకర్, కిరణ్, శ్రీశైలం రెడ్డి, అల్తాఫ్ పటేల్, బాలయ్య, హమీద్,కృష్ణ యాదవ్, రాజుపటేల్, నాగయ్య, స్వామి ఉన్నారు.

జూకల్‌లో ఇంటింటా ప్రచారం

పెద్దశంకరంపేట : జూకల్‌లో ప్రచారం చేస్తున్న విగ్రాం శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట, నవంబర్ 28 : పెద్దశంకరంపేట మండల ప్రజలు అభివృద్ధికే ఓటు వేయాలని కేంద్రపుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జూకల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. 70 ఏండ్ల చరిత్రలో ఎప్పుడైనా రైతుబంధు, రైతుబీమా, ఉచిత 24 గంటల కరెంటు ఇచ్చారా.. అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు సురేశ్ గౌడ్, నాయకులు జహంగీర్, మహంకాళి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు కీలకం

మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

వైపీఆర్ కళాశాలలో స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

మెదక్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సాధారణ ఎన్నికలు నియమావళి అమలులో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్స్‌కు రెండో సారి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్స్‌లు పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, త్రాగు నీరు, విద్యుత్, టాయిలెట్స్ లాంటి సదుపాయా లు, పోలింగ్ నిర్వహణ, ఈవీఎం, వీవీ ప్యాట్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, ఇంక్, ఎన్నికల నిర్వహణ జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. మాక్ పోలింగ్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలకు చోటు లేకుండా చూడాలని, ఎన్నిక ముం దు, ఎన్నికల అనంతరం మైక్రో అబ్జర్వర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ రోజు చేయాల్సిన విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, మైక్రోఅబ్జర్వర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా హవేళీఘనపూర్ శివారులోని వైపీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా ఏర్పాట్లను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట పర్చాలని ఆయన అన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో విద్యుత్, బారికెడ్స్, మీడియా సెంటర్, ఇంటర్‌నెట్, అబ్జర్వర్ రూం, బందోబస్తు లాంటి ఏర్పాట్లను పరిశీలించారు. డిసెంబర్ 3వ తేదీ కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, కౌంటింగ్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మితే ఆగమే

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



పెద్దశంకరంపేటలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న స్థానికులు

పెద్దశంకరంపేట, నవంబర్ 28 : బీజేపీ,కాంగ్రెస్ పార్టీలను నమ్మితే తెలంగాణ ఆగమవుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దశంకరంపేట పట్టణంలో చివరి రోజు సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది ఏమీలేదని పదేండ్లలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నికలప్పుడు వచ్చి మాయమయ్యేవారు కావాలా.. ఎల్లప్పుడూ మీతో ఉండే నేను కావాలా ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రజలకు ఎ లాంటి సమస్య వచ్చినా అండగా నిలబడి పరిష్కరిస్తానని తెలిపారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రపుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీ పం తులు, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

టోప్యా తండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

చిలిపిచెడ్, నవంబర్ 28 : గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమయ్యిందని తండా ప్రజలు గుర్తు చేశారు. గౌతాపూర్ గ్రామ నుంచి నూతన గ్రామ పంచాయతీ టోప్యా తండాను ఏర్పాటు చేశారు. ఈ తండాలో 85 పోలింగ్ కేంద్రం కూడా ఏర్పాటు చేసి సర్పంచ్,ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించారు. ఇప్పుడు అధికారులు పోలింగ్ కేంద్రాన్ని గౌతాపూర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేయడం మంచిదికాదని..మా తండాలో 400 ఓటర్లు ఉన్నారని తండా ప్రజలు గౌతాపూర్‌కు వెళ్లి ఓట్లు వేయాలేమని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలను తండా ప్రజలాందరం, బహిష్కరిస్తామని ఆందోళన చేపటారు. ఈ విషయంపై తండా సర్పంచ్ అన్నిబాయి తహసీల్దార్ ముసాదీక్‌ను వివరాలు కోరాగా.., జిల్లా ఎన్నికల ఆదేశాల మేరకు గౌతాపూర్ నుంచి టోప్యా తండాకు 500 మీటర్లు దూరం ఉండడంతో టోప్యి తండాలో అసెంబ్లీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలేమని తహసీల్దార్ తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు మత్రమే టోప్యా తండాలో నిర్వహింస్తామన్నారు. తండాకు చెందిన ఓట్లులు గౌతాపూర్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తప్పుకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని టోప్యా తండా ప్రజలను తహసీల్దార్ కోరారు.

పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలంటున్న టోప్యా తండా వాసులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657